## రాష్ట్రంలో గంగపుత్రులకు ఫెడరేషన్ ద్వారా రుణాలు

**తెలంగాణ మత్స్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్**



తెలంగాణ మత్స్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 20ప్రభాతవార్త: రాష్ట్రంలో గంగపుత్రులకు ఫెడరేషన్ ద్వారా రుణాలు అందించడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలంగాణ మత్స్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయికుమార్ అన్నారు. తెలంగాణ గంగతెపోత్సవం ఆధ్వర్యంలో మెట్టు సాయికుమార్‌ను అధ్యక్షుడు మల్కు మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూస నర్సింహా బెస్త, కొప్పు పద్మ, అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు రాజు, కోశాధికారి లింగం, సురేశ్, గుండు జగదీశ్‌బాబు, పూస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కుమహేందర్, పూస నర్సింహా బెస్త మాట్లాడుతూ గంగపుత్రులకు, మహిళలకు గంగపుత్ర కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు సబ్సీడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. నెక్లెస్ రోడ్ పర్యాటక కేంద్రంగా గంగమ్మ గుడి నిర్మాణం అభివృద్ధి చేయాలని కోరారు.



# హైదరాబాద్ వార్త

## ఆటో డ్రైవర్లకు ఆర్థిక ఇబ్బందులు

**నిరసనగా లోక్‌సభ ఎన్నికలు బహిష్కరణ**

సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు ఉపాధి కరువైందని, ప్రభుత్వం తమను పట్టించుకోనందుకు నిరసనగా లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఏసి కన్వీనర్ మహ్మద్ అమాను ల్లాఖాన్ హెచ్చరించారు. మోటారు వాహనాల చట్టంలో ఉచిత ప్రయాణ సౌకర్యంకు చట్టబద్ధత లేదని, చేతనైతే సిఎం రేవంత్‌రెడ్డి మద్య పాన నిషేదాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు గిరాకిలు లేక అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం తమ బాధలను అర్థం చేసుకుని న్యాయం చేయకపోతే ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు లక్ష్మీనర్సయ్య, మహ్మద్ అజీముద్దీన్, ఎస్‌కెబి జమ, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ రాధాకృష్ణకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: రాజ్‌భవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సిపి రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా పాల్గొన్నారు. అనంతరం గవర్నర్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## వైద్యసంచాలకురాలి నియామకం రద్దు

బేగంబజార్,మార్చి 20ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వైద్య సంచాలకులుగా కొనసాగుతున్న డాక్టర్ వాణి నియామకాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రద్దు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే ఉస్మానియా ఆసుపత్రి అదనపు సూపరింటెంటెంట్ డాక్టర్ త్రివేణిని నియమించారు.నెలరోజులు కాకముందే ఆమె స్థానంలో తెలంగాణ రాష్ట్ర వైద్యసంచాలకులుగా డాక్టర్ వాణిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.డాక్టర్ వాణిని నియామకాన్ని ప్రొఫెసర్ నరేందర్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ వేశారు.దీంతో నియమ నిబంధనలను ఉల్లంఘించి సీనియార్టీలేని డాక్టర్ వాణిని డిఎంఈగా చెల్లదని రద్దు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎవరిని డిఎంఈ నియమిస్తుందో వేచిచూడాల్సిందే..

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10ఏళ్ల జైలుశిక్ష



నిందితుడు శివక్రిష్ణ (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, మార్చి 20 ప్రభాతవార్త: గత పదేళ్ల క్రితం గచ్చిబౌలిలో చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచారం కేసులో కోర్టు నిందితుడికి 10ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈమేరకు రాజేంద్రనగర్ ప్రత్యేక ఫోక్సో కోర్టు తీర్పు వెల్లడించింది. నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6వేల రూపాయల జరిమానా, బాధితురాలికి 5లక్షల పరిహారం అందించాలని తీర్పునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా నందనవనం గ్రామానికి చెందిన మిడసాల శివక్రిష్ణ(22) గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయకనగర్‌లో నివాసం ఉండేవాడు. బర్ఫ్‌ఫెస్ట్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేసిన శివక్రిష్ణ 2014 అక్టోబరు 20వ తేదీన ఓ పదేళ్ల మైనర్ బాలిక మీద అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాలిక కనిపించడం లేదని తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో గాలించగా, శివక్రిష్ణ ఇంటి సమీపంలో కనిపించింది. బాలిక తల్లిదండ్రులు గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు. కాగా 10 సంవత్సరాల విచారణ అనంతరం రాజేంద్రనగర్ ప్రత్యేక ఫోక్సో కోర్టు బుధవారం తుదితీర్పు వెల్లడించింది. నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6వేల జరిమానా, బాధితురాలికి 5లక్షల పరిహారం చెల్లించాలని ప్రత్యేక ఫోక్సో కోర్టు జడ్జీ ఆంజనేయులు తీర్పు వెల్లడించారు.

## మధుర ఫలం.. విషతుల్యం

**నగరానికి భారీగా చేరుతున్న మామిడి దిగుమతి**

**పండ్లుగా మాగించేందుకు రసాయనాలు వాడుతున్న వ్యాపారులు**

**రహస్య గోదాముల్లో గుట్టుచప్పుడు కాకుండా నిల్వలు**

**చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**



హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: మామిడి పండ్లు పసుపురంగులో నిగనిగలాడుతుంటూ తొందరపడి కొనుగోలు చేయొద్దు.అవి కార్బైట్, రసాయనాలతో పండించినవా.. సహజసిద్దంగా పండినవా తెలుసుకుని కొనుగోలు చేయండి. ఆరోగ్యకరమైన పండ్లను కొందరు వ్యాపారులు లాభాపేక్షతో విషతుల్యం చేస్తున్నారు. రసాయనాలు,కార్బైట్ వంటివి ఉపయోగించి కృతిమంగా పండ్లను మగ్గిస్తున్నారు. ఇవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో ఈ విధానాన్ని ప్రభుత్వం నిషేదించింది. వ్యాపారులు రసాయనాలతో పండ్లను మగ్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది అయినా వారిలో మార్పు కనిపించడం లేదు. జాంబాగ్, సికింద్రాబాద్ మోండా మార్కెట్ లతోపాటు కొత్తపేట్ పాతఫ్రూట్ మార్కెట్ సమీపంలోని కొన్ని గోదాముల్లో కొందరు వ్యాపారులు నిషేదిత రసాయనాలతో పండ్లను మగ్గిస్తున్నారు. తాజాగా నగరంలో టాస్క్ ఫోర్స్, జిహెచ్‌ఎంసి ఫుడ్‌సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. రసాయనాలతో మామిడిపండ్లు నిల్వచేస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని షాప్‌ను సీజ్‌చేశారు. రూ.4.5లక్షల విలువ చేసే మామిడిని పోలీసులు సీజ్ చేశారు. ఇలా అరటి,మామిడి, దానిమ్మ వంటి పండ్లను సహజ సిద్దంగా మగ్గిస్తేనే రుచితోపాటు,శరీరానికి అవసరమైన ప్రోటీన్లు,విటమిన్లు అందిస్తాయి. కృతిమంగా మగ్గిస్తే వాటితోపాటు అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది.

**మామిడి పండ్లే..** వేసవిలో పండ్ల మార్కెట్‌కు టన్నులకొద్దీ మామిడి దిగుమతి ఉంటుంది. సీజన్ కేవలం రెండు నెలలే ఉండటంతో వాటిని సహజ పద్దతిలో మగ్గించడానికి సమయం పడుతుందని వ్యాపారులు కార్బైట్,ఫౌడర్‌ను వినియోగిస్తున్నారు. పక్వానికి రాని పండ్ల మధ్య రసాయనాలు ఉంచడం వల్ల అవి తెల్లవారే సరికి మగ్గిపోతాయి. అటువంటి పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి చేటు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రసాయనాల వినియోగంపై ఫుడ్‌సేఫ్టీ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ అధికారులు నిఘా పెట్టినా చాలామంది వ్యాపారులు శివారు ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

**రహస్య గోదాములు..**

అతిపెద్ద పండ్ల మార్కెట్ అయిన గడ్డిఅన్నారం మార్కెట్‌లో గతంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా కార్బైట్ చైను నుంచి దిగుమతి అవుతున్న రసాయన పౌడర్‌ను వినియోగిస్తున్నట్లు బయటపడింది. అయితే ఇటీవల మార్కెట్ సైతం శివారు ప్రాంతానికి తరలడంతో అక్కడ సమీప ప్రాంతాలతోపాటు, గతంలో గడ్డి అన్నారం, చైతన్యపురి ప్రాంతాల్లో వినియోగించుకున్న గోదాంలలో తమ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు. అక్కడ కార్బైట్‌తో మాగించిన తర్వాత సిటిలోని చిన్నచిన్న వ్యాపారులకు అమ్ముతున్నారు. ముఖ్యంగా చైనానుంచి దిగుమతి అయిన కార్బైట్‌ను గోదాముల్లో నిల్వచేస్తున్నారు. పండ్లను ఇక్కడికి తరలించడం లేదా కోరుకున్న వ్యాపారులకు వారి స్థావరాలకే రసాయన పౌడర్‌లను పంపిణీ చేస్తున్నారు. రెయిన్ బజార్, మొఘల్‌పురా, మీర్‌చౌక్‌తోపాటు హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, చర్లపల్లి,కాటేదాన్, పహాడీషరీఫ్ వంటి ప్రాంతాల్లో రహస్య గోదాముల్లో ఉన్నాయి.

## పబ్‌లే లక్ష్యంగా..

**డ్రగ్స్ సరఫరాదారుడితో పాటు మరో వ్యక్తి అరెస్టు**

**11 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం**

**రాడిసన్ పార్టీకి డ్రగ్స్ సరఫరాలో కీలక పాత్ర**




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి వినీత్ తదితరులు



నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న ఖరీదైన కారు

గచ్చిబౌలి, మార్చి 20 ప్రభాతవార్త: మెట్రోపాలిటన్ నగరాల్లోని పబ్‌లను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ వ్యాపారం చేస్తున్న నిందితుడితో పాటు అతనికి సహకరిస్తున్న మరో వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. దేశంలోని పలు నగరాల్లో ఉన్న వారితో కలిసి ఓ ముఠాగా ఏర్పడి పబ్‌లకు వచ్చే వారికి డ్రగ్స్ అలవాటు చేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. డ్రగ్స్ వ్యాపారంతో వచ్చిన డబ్బును జల్సాలు, ఖరీదైన కార్లు, సెల్‌ఫోన్లు కొనుగోలు చేస్తూ విలాసవంతమైన జీవనం సాగిస్తున్నారు. గతకొన్ని రోజుల క్రితం నగరంలో బయటపడిన రాడిసన్ హోటల్ డ్రగ్స్ పార్టీకి సైతం ఈ నిందితుడే డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి వినీత్ ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

నగరంలోని ముషీరాబాద్‌కు చెందిన సయ్యద్ అబ్దుల్ రహ్మాన్(27) సులభంగా డబ్బు సంపాదించడం కోసం డ్రగ్స్ విక్రయించడం ప్రారంభించాడు. డ్రగ్స్ వ్యాపారం చేస్తూ పోలీసులకు పట్టుబడి గోవా జైలులో ఉన్న ఫైజల్, మరికొందరితో కలిసి దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, గోవా తదితర ప్రాంతాల్లో డ్రగ్స్ వ్యాపారం చేయసాగారు. ఈ నగరాల్లో తరచూ పబ్‌లకు వచ్చే వారే లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ విక్రయిస్తూ కోట్లు సంపాదించారు. అబ్దుల్ రహ్మాన్ ఢిల్లీ నుంచి నిషేదిత కొకైన్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను తీసుకువచ్చి నగరంలోని పబ్‌లకు వచ్చే వారికి విక్రయించసాగాడు. గతంలో అబ్దుల్ రహ్మాన్ మీద నగరంలో 6కేసులు నమోదయ్యాయి. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 2, డబీర్‌పురా, మలక్‌పేట, ఛాదర్‌ఘాట్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రగ్స్ విక్రయించడంతో అబ్దుల్ రహ్మాన్ మీద పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న అబ్దుల్ రహ్మాన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా గతకొన్ని రోజుల క్రితం గచ్చిబౌలి రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ బయటపడడం, పలువురు వ్యాపారవేత్తలు, టాలివుడ్ ప్రముఖులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయడం సంచలనంగా మారింది. ఈ డ్రగ్స్ పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసిన వారి కోసం పోలీసులు కూపి లాగారు. పాతబస్తీకి చెందిన మీర్జా వహీద్ భేగ్ వద్ద రాడిసన్ హోటల్ డ్రగ్స్ పార్టీ కోసం డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు గుర్తించిన పోలీసులు వహీద్ భేగ్‌ను అరెస్టు చేశారు. వహీద్ భేగ్ ఇచ్చిన సమాచారంతో అబ్దుల్ రహ్మాన్ వహీద్ భేగ్‌కు డ్రగ్స్ అమ్మినట్లు తేలింది. దీంతో మాదాపూర్ ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు అబ్దుల్ రహ్మాన్ కోసం గాలింపు చేపట్టారు. చివరికి అబ్దుల్ రహ్మాన్ సైబరాబాద్ పోలీసుల చేతికి చిక్కాడు. రహ్మాన్‌తో పాటు అతనికి సహకరిస్తున్న ఢిల్లీ మహిపాల్‌పురాకు చెందిన మిలాన్‌సి నరేంద్రసీవనత్(27)ను సైతం పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు మొదట పబ్‌లకు వచ్చే వారికి డ్రగ్స్ అలవాటు చేయడం, అనంతరం డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారి వద్ద ఎక్కువ డబ్బు తీసుకొని డ్రగ్స్ విక్రయించడం చేయసాగారు. ఈ విధంగా వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవనం సాగించసాగారు. ఖరీదైన కార్లు, సెల్‌ఫోన్లతో జల్సాలు చేయసాగారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి ఒక కోటీ రూపాయల విలువైన 11 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్, 7 సెల్ ఫోన్లు, ఓ జాగ్వార్ కారును స్వాధీనం చేసుకున్నారు. గత మూడేళ్లుగా నగరంలో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్న అబ్దుల్ రహ్మాన్ మొదటిసారిగా పోలీసులకు చిక్కాడని మాదాపూర్ డిసిపి తెలిపారు. గోవా జైలులో ఉన్న ఫైజల్‌తో కలిసి అబ్దుల్ రహ్మాన్ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు తేలిందని పోలీసులు తెలిపారు. జైలు నుంచే ఫైజల్ మిగిలిన గ్యాంగ్ సభ్యులకు ఆదేశాలు జారీ చేస్తు పలు పట్టణాల్లో డ్రగ్స్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్ఓటీ డిసిపి శ్రీనివాస్, ఏడిసిపిలు శ్రీనివాస్‌రెడ్డి, జయరామ్, ఏసిపి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఫుడ్‌కోర్టు డబ్బాలో పేలిన సిలిండర్.. తప్పిన ప్రమాదం

వనస్థలిపురం, మార్చి 20,ప్రభాతవార్త: ఫుడ్‌కోర్టు డబ్బాలో సిలిండర్ పేలడంతో ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన వనస్థలిపురం పిఎస్ పరిధిలో చోటు చేసుకుంది. త్రిత్‌పాల్‌సింగ్ (27), వనస్థలిపురంలోని గురుద్వార్ రోడ్డులోని పెట్రోల్ బంక్ ముందు ఓడబ్బాను తీసుకుని అందులో రోల్‌ఎక్స్‌ప్రెస్ ఫుడ్ కోర్టు పేరిట ఆహారం విక్రయిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం ఫుడ్‌కోర్టును ఇతరుకు అద్దె ఇచ్చాడు. మధ్యాహ్నం సమయంలో ఫుడ్‌కోర్టు డబ్బాను తెరిచి, సామాగ్రి తెచ్చేందుకు బయటకు వెళ్లారు. ఆసమయంలో డబ్బాలో ఉన్న గ్యాస్ లీకైంది. గ్యాస్‌లీకేజీతో ఒక్కసారిగా మంటలు అంటుకుని ,పక్కనే ఉన్నబ్యాగుల షాపుకు వ్యాపించాయి. సిలిండర్ పేలిన సమయంలో సమీపంలో ఎవరూలేకపోవడంతో ప్రమాదం తప్పింది. రెండుడబ్బాల్లో ఉన్న దాదాపు 2లక్షల విలువచేసే సామాగ్రి కాలిపోయింది. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి అదుపులోకి తెచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: 50ఏళ్లకింద పదో తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి స్నేహితులతో కలిసి అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. సుల్తాన్‌బజార్‌లోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1974 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఒక్కదగ్గర చేరి తమ అనుభవాలు, అనుభూతులను పంచుకున్నారు. తాము చదివినప్పటి భవనం లేనందుకు బాధను వ్యక్తపరిచారు. తమకు పాఠం చెప్పిన గురువుల గురించి విశేషంగా చెప్పుకున్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ రాపోలు సుదర్శన్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి.రహీం, బి.మధుసూధన్, ఏం.సేతుపతి, ప్రధాన కార్యదర్శిగా సి.వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా ఆర్ఎం ద్వారకానాథ్, బి రుశిరాజ్, కోశాధికారిగా వై మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అత్తాపూర్‌లో వైభవంగా శ్రీ కృష్ణ భగవానుని యాత్ర



యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త : అత్తాపూర్ డివిజన్ పరిధిలో బుధవారం శ్రీరామ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ కృష్ణ భగవానుని యాత్ర జరిగింది.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఎస్.విజయ్ కుమార్,పవన్,జగదీష్,పాండు యాదవ్, శంకర్ రెడ్డి శ్రీరామ్ మిత్ర మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఆత్మహత్యలను కనుక ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బిఆర్‌టియు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, కనీస వేతన సలహా మండలి పూర్వ చైర్మన్ పి.నారాయణ హెచ్చరించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మిగతా సిటీ 3వ పేజీలో

## నూతన గవర్నర్‌కు అభినందనలు



గవర్నరు సి.పి.రాధాకృష్ణన్‌కు పుష్ప గుచ్ఛం అందజేసిన వకుళాభరణం, చిత్రంలో కార్యదర్శి బుర్రా వెంకటేశం

నాంపల్లి, మార్చి 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నరుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.పి.రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో బుధవారం కలిసిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు రాజ్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర నూతన గవర్నర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో డా. వకుళాభరణం కూడా పాల్గొన్నారు.

## మహిళామూర్తులకు సన్మానం ఒక అపూర్వ ఘట్టం

**సిరికొండ మధుసూదనాచారి**



శృతిలయ సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారగ్రహీతలతో మధుసూదనాచారి, ఆమని

రవీంద్రభారతి, మార్చి 20 ప్రభాతవార్త : ప్రముఖ మహిళామూర్తులను సన్మానించుకోవడం మననిమనం గౌరవించుకోవడమేకాక ఇదొక అపూర్వఘట్టమని, మరచిపోలేని మధురానుభూతిని కలిగిస్తుందని తెలంగాణ శాసనసభ తొలిసభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో అద్భుతంగా రాణిస్తూ అత్యున్నతశిఖరాలను చేరుకొంటున్నారనడానికి నిదర్శనం నేటి అవార్డు గ్రహీతలైన మహిళామూర్తులేనని స్పష్టం చేస్తూ మహిళలను గౌరవించుకొంటేనే దేశం సుభిక్షం, సర్వోన్నతంగా వెల్లివిరుస్తుందని పురస్కారగ్రహీతలను, నిర్వాహకులు బండారు సుబ్బారావు, ఆమనిలను ఎంతగానో అభినందించారు. ప్రముఖ సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు సౌజన్యంతో శోభన్‌బాబు దివ్యస్మృతిలో సీల్‌వెల్ సుస్వరాలు శీర్షికన శోభన్‌బాబు చిత్రగీతాలతో ఎవరీ చక్కనివాడు పేరున నవరసగాయని ఆమని నేతృత్వంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ శాసనసభ తొలి సభాపతి చైర్మన్ సిరికొండ మధుసూదనాచారి, విశిష్ట అతిథులు కోలేటి దామోదర్, మిగతా సిటీ 3వ పేజీలో

## పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్**



సమావవేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: నగరంలో ప్రజలకు పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని పూర్తి ప్రణాళికలను తయారు చేయాలని అందులో ముఖ్యంగా ఆర్గనైజింగ్ పార్కింగ్ పై ప్రత్యేక దృష్టిసారించాలని కమిషనర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరంలో ఎదుర్కొంటున్న పార్కింగ్ సమస్యలపై చర్చించారు. కాంప్రహెన్సివ్ పార్కింగ్ పాలసీ తయారు చేసేందుకు అధికారులు విధివిధానాలను సిద్దం చేయాలన్నారు. టూవీలర్, త్రీవీలర్, ఫోర్ వీలర్‌తోపాటు భారీ వాహనాలను ఎక్కడ ఎక్కడ పార్కు చేయడానికి అవకాశం ఉందో అలాంటి అనువైన స్థలాలను గర్తించాలని ఛీఫ్ సిటీప్లానర్‌ను ఆదేశించారు. జిహెచ్‌ఎంసి పరిధిలో ఇప్పటికే స్థలాలను గుర్తించినప్పటికీ సరైన నిర్వాహణ లేకపోవడం మూలంగా పార్కింగ్ వినియోగించుకోవడం లేదన్నారు. ఏఏప్రాంతాల్లో పార్కింగ్ చేసుకనేలా స్థలాలు ఉంటే వాటి వివరాలను ప్రత్యేక పోర్టల్ లేదా యాప్‌ద్వారా గుర్తించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేట్ స్తలంలోనూ పార్కింగ్ కోసం ముందుకు వస్తే వారు పాటించాల్సిన నియమ నిబంధనలను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా మెయిన్‌రోడ్‌తోపాటు ట్రాఫిక్ రద్దీగా ఉండే కాలనీలో రోడ్లను గుర్తించి అనువైన స్థలాలను గుర్తించాలని అలాగే కమర్షియల్ మాల్స్ వద్ద వాహన పార్కింగ్ సౌకర్యం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఏజెన్సీ పార్కింగ్‌కు సంబంధించిన నిర్మాణ నమూనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిషనర్ పరిశీలించారు. ఈసమావేశంలో ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, ఇఎన్‌సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్ స్నేహ షబరీష్, సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, ప్రాజెక్ట్ సిఈ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో బిజెపిని గెలిపించేందుకు
# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఈటెల రాజేందర్



**ఈటెల రాజేందర్‌కు అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ బిజెపి నేతలు రామకృష్ణ, బి.ఎన్.శ్రీనివాస్,పరశురామ్ తదితరులు**

కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాత వార్త: పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి,మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, పరశురాం, ఆయా వార్డు అధ్యక్షులు శంకర్,వీరవర్ధన్ గౌడ్, రాజ్ మల్లేశ్, కనకరాజు, అరుణ్,అజయ్ యాదవ్, అశోక్, ప్రశాంత్, కిరణ్, అజయ్ కుమార్‌లతో పాటు వందలాది మంది బిజెపి కార్యకర్తలు ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఈటెలకు అభినందనలు తెలిపిన జెట్టి ఉమేశ్..** కంటోన్మెంట్ 4వ వార్డు పికెట్‌లోని శ్రీ భూలక్ష్మి దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్,సామాజిక కార్యకర్త జెట్టి ఉమా మహేశ్వర్ రావ్ బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు అభినందనలు తెలియజేశారు.

## సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ నేత శ్రీగణేష్ తదితరులు**

కంటోన్మెంట్, మార్చి 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఎన్.శ్రీగణేష్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. 2018,2023లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైయ్యాడు. అయితే కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందిత 3 నెలలలోపే మృతి చెందడం వల్ల ఆ సీట్ ఖాళీ ఏర్పడటంతో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. మంగళవారం వరకు బిజెపి పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పనిచేసిన శ్రీగణేష్ అకస్మాత్తుగా నిర్ణయం తీసుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్,మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డిల చొరవతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ కాంగ్రెస్ టికెట్ తనకే కెటాయిస్తున్నట్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు శ్రీగణేష్ తెలిపారు.

## పద్మశాలీలకు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్**

సైఫాబాద్, మార్చి 20 ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం 'పద్మశాలి ఫైనాన్స్ కార్పోరేషన్' ఏర్పాటు చేసినందుకు అఖిల భారత పద్మ శాలి సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మ ంత్రి పొన్నం ప్రభాకర్‌కు సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సురపల్లి రవికు మార్, నాయకులు కొండా సహదేవ్, సి.నవీన్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న పద్మశాలీలు ఆనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పద్మశాలీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి అధుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు విధిగా చేనేత వస్త్రాలు ధరించేలా నిబంధనలు విధించాలన్నారు.

## నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం పోరాటం

బేగంపేట మార్చి 20, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి ,ఏ ఐ సీ సీ సభ్యురాలు డా.కోట నీలిమ అన్నారు.బుధవారం నియోజక వర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ జీరా లో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలపై నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ జీరా బస్తీ వాసుల స్థలాలు గతంలో ఎండోమెంట్ పరిధిలో ఉన్న స్థలాలు వారికి సంబంధించినవి కాదని ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో బస్తీవాసుల రికార్డులను పరిశీలించి ప్రస్తుతం ఉన్న చిన్న చిన్న ఇండ్ల స్థానంలో 47 పక్కా ఇండ్ల నిర్మాణానికి సహకరించాలని వారు కోట నీలిమ దృష్టికి తీసుకు రాగా పక్కా ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గం ఏబ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్,రాంగోపాల్‌పేట డివిజన్ ప్రశిడెంట్ మల్లిఖార్జున్,డీసీసీ సెక్రటరీ హేమంత్ సింగ్,బస్తీ అధ్యక్షుడు నర్సింగరావు,శ్రీకాంత్ చారి,ఎస్.ఆర్.శివ,శ్రీకాంత్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పదవుల్లో ముదిరాజ్‌లకు అన్యాయం

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ**



**అభివాదం చేస్తున్న అశోక్, రాములు, కనకయ్య తదితరులు**

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: రాష్ట్రంలో 85లక్షలకుపైగా జనాభా కలిగిన ముదిరాజ్‌లకు ఇటీవల జరిగిన కార్పొరేషన్ చైర్మన్‌ల నియామకంలో అన్యాయం జరిగిందని తెలంగాణ మదిరాజ్ మహాసభ ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, ముదిరాజ్ అధ్యయన వేధిక చైర్మన్ ప్రొఫెసర్ రాములు, తమ్మిగారి కనకయ్య ముదిరాజ్ తదితరులు ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యదిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు 36 కార్పొరేషన్లలో కేవలం ఒకేఒక్క కార్పొరేషన్‌ను ఇవ్వడం సరికాదన్నారు. అలాగే ఫిషరీస్ కార్పొరేషన్ ముదిరాజ్‌లకు ఇస్తామని చెప్పి ఇతరకులానికి కేటాయించి తమకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో నాలుగువేలకుపైగా సహకార సంఘాలు ఉంటే అందులో మూడువేలకు పైగా ముదిరాజ్‌లు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. అలాగే 2003 ఫిబ్రవరి 19న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ముదిరాజ్‌లను బిసిడినుంచి బిసిఏలోకి మార్చాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు మత్స్యకార సామాజిక వర్గాలకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని వాటిని నెరవేర్చాలన్నారు. అలాగే మెదక్ ఎంపి స్థానంను నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించాలని, జెడ్పీచైర్మన్, జెడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్ పదవులను జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు బొల్ల వెంకట్, మందుల వరలక్ష్మి, బండి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అప్రజాస్వామిక పాలన నడుస్తుంది

**ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు భూపాల్‌గౌడ్**

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: దేశంలో ప్రస్తుతం అప్రజాస్వామిక పాలన నడుస్తుందని ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు భూపాల్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో ఓటున్ల డబ్బు పెట్టి కొనడం, అమ్మడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతుందన్నారు. ఈనేపథ్యంలో ఓట్లు కొన్నవారి ఎన్నికను రద్దు చేయాలని, క్రిమినల్ బ్యాక్‌రౌండ్ ఉన్న వారిని శిక్షించాలని 140 కోట్లన్ల మంది భారతీయుల పక్షాన సుప్రీంకోర్టులో ఫిల్ వేశానన్నారు. 76సంవత్సరాలుగా రాజకీయం అనేది దేశంలో అవినీతి మయంగా మారిందని దీనిని ప్రజలే తమకు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ద్వారా ప్రక్షాళన చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు ఎఫ్‌సిడిసిలో ఉచిత వైద్యశిబిరం

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: వరల్డ్ డౌన్ సింఢ్రోమ్ డే సందర్భంగా గురువారం మాదాపూర్‌లోని ఫెర్నాండెజ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌సిడిసి) డౌన్ సింఢ్రోమ్ (జన్యుసంబంధిత వ్యాధి )పిల్లకు ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్నాహ్నం 2గంటలవరకు ఈశిభిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో నత్తి, ఎదుగుదల, ఇతర జన్యుపరమైన లోపాలను గుర్తించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈవైద్యశిభిరంలో డెవలప్‌మెంటల్ పిడియాట్రిక్స్, కార్డియాలజీ, ఎండోక్రినాలజీ, ఆర్థోపెడిక్స్‌లలో ప్రత్యేకత కలిగిన శిశువైద్యులు, జన్యుశాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారన్నారు. ఈశిబిరాన్ని దివీస్‌ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్, నయిదిశల బాగస్వామ్యంలో ఎఫ్‌సిడిసి నిర్వహింస్తుందని పేర్కొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం

అడ్డగుట్ట, మార్చి 20 ప్రభాతవార్త: అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన సామ్యేల్ ఓ వ్యక్తి మతి స్థిమితం కోల్పోయి బుధవారం అడ్డగుట్టలో వీరంగం సృష్టించాడు. ఒక చేతిలో రాయి, మరో చేతిలో కర్ర పట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. గతంలో ఆవ్యక్తి కారు మెకానిక్‌గా పనిచేసి మతిస్థిమితం కోల్పోయి సంచరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## మల్కాజిగిరిని కైసవం చేసుకుంటాం: బిఆర్ఎస్



**ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేతో ఎంపి అభ్యర్థి లక్ష్మారెడ్డి**

దుండిగల్, మార్చి 20 ప్రభాతవార్త: పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానాన్ని బిఆర్ఎస్ భారీ మెజార్టీతో కైవసం చేసుకోవడం ఖాయమని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంపై చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో దేవాలయ సాలా గారం నిర్మాణం



**సాలా గారాన్ని ప్రారంభిస్తున్న రాజేశ్వరరావు**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్‌లోని కళ్యాణ్ నగర్‌లో గల కట్ట మైసమ్మ దేవాలయ సాలా గారాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన తండ్రి దివంగత నేత వడ్డేపల్లి నర్సింగ్‌రావు జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించారు. బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో సాలా గారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల ఆవరణలో ఎంతో ప్రశాంతత కలుగుతుందని, యువత ఆధ్యాత్మికం వైపు పయనించాలని అన్నారు. ఇక్కడి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


## మజ్జిగ పంపిణీ



**బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్**

నాచారం, మార్చి 20 ప్రభాతవార్త: బాటసారుల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడు తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం ఎర్రగుంటకు చెందిన శ్రీస్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాచారం వైజయంతి వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సాయిజన్ శేఖర్ కేంద్రాన్ని ప్రారంభించి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీస్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ స్థానిక నాయకులు కట్టబుచ్చన్న గౌడ్, యాదగిరి, శివకుమార్, మహేందర్, సిధి మల్ల, ప్రతాప్, శంకర్, అనిల్, కర్ణ, నాగరాజు, గద్ద క్రాంతి, శ్యామ్, సాయిరామ్, రఘు, సుశాంత్, మూర్తి, మహేందర్ పొన్నాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**అన్నం వడ్డిస్తున్న బిజెపి నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ తదితరులు**

నాచారం, మార్చి 20 ప్రభాతవార్త: మేడ్చల్ మల్కాజిగిరి బిజేపీ ఆధ్వర్యంలో బుధవారం నాచారం అంబేద్కర్ విగ్రహం అన్నప్రసాద వితర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపీ జిల్లా నాయకులు, రాగిరి మోహన్ రెడ్డి, ఎంపాల పద్మారెడ్డి, పోతగాని గోపాల్ గౌడ్, మల్లెల నర్సింగ్ రావు, అధ్యక్షులు ప్రకాష్ తధితరులు ప్రజలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బిజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఇటల రాజేందర్ గెలుపు కోసం అందరు కలిసి కట్టుగా సైనికుల్లా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, నాయకులు అనితా రెడ్డి, చిల్లా అశోక్, శేఖర్ రెడ్డి, చంద్రమౌళి,రాజి రెడ్డి, గోపి, మంజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చారిత్రక నవలాచక్రవర్తి అడవి బాపిరాజు

**వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్**



**ప్రసంగిస్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్**

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: జాతియోద్యమ యోధుడు, ఆచార్యుడు, వీటన్నింటికి మించి గొప్ప సహృదయుడు అడవి బాపి రాజు అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో బహుముఖ ప్రజ్ఞాశాలి అడవి బాపిరాజు సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్‌మాట్లాడుతూకవిగా,చిత్రకారుడిగా, శిల్పిగా, కథకుడిగా, నవలారచయితగా, గాయకుడిగా, పత్రికా సంపాదకుడిగా, కళాదర్శకుడిగా ఎంతో పేరును సంపాదించారన్నారు. కాల్పనికోద్యమ కాలంలో బాపిరాజు తెలుగు కవిత్వాన్ని, సృజనాత్మక వచన రచనలనూ కొత్త పుంతలు తొక్కించారని, ఆంధ్రజాతి ప్రాచీనవైభవాన్ని మహోజ్వలంగా దీపింపజేసి జాతియోద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి బాపిరాజు అని అన్నారు. ఆంధ్రత్వం మూర్తీభవించిన చారిత్రక నవలా రచనలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్‌బి.రామ్, హైకోర్టు న్యాయవాది, గాయనీ తోటశ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిని గెలుపే లక్ష్యంగా సమీక్షా సమావేశం



**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ ఎస్ పార్టీ మల్కాజగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఆనాటి మంత్రి కెటిఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. దీనికి కృతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశానికి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్నది: చిన్నారెడ్డి

**విక్రమ్‌యాదవ్ కాంగ్రెస్‌లో చేరిక**



**విక్రమ్‌యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చిన్నారెడ్డి**

సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి విస్తున్నదని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రణాళిక సంఘం వైస్–ఛైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి భరోసా వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో పలు జిల్లాలతోపాటు జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి చెందిన యువ న్యాయవాది, మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఇబ్రహింపట్నం నియోజకవర్గం నుంచి పోటిచేసిన గొంటి విక్రమ్‌యాదవ్ ఆధ్వర్యంలో మజ్లిస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి చిన్నారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎఐసిసి అగ్రనాయకుడు రాహుల్ గాంధీ దేశంలో చేపట్టిన భారత్ న్యాయ్ జోడో యాత్రకు విశేష స్పందన వస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో 14 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. గొంటి విక్రమ్‌యాదవ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిగా చేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణభద్దులై పనిచేస్తారని చెప్పారు.

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి

**సఫా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రుబీన్ నఫీజ్ ఫాతిమా**

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందఉకు సఫా స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని ఆసంస్థ చైర్‌పర్సన్ రుబీన్ నఫీజ్ ఫాతిమా తెలిపారు. ఔత్సాహిక మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తీజరా పేరుతో చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంబ్రారీ, టైలరింగ్, వంట, ఆరోగ్య, ఇన్ఫార్మేషన్, ఎనేబుల్ట్ సర్వీసెస్, రిటైల్ మేనేజ్మెంట్, మైక్రో ఎంటర్‌పేన్యూర్‌షిప్ తదితర రంగాలోన్ల యువతులు, మహిళలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈకార్యక్రమంలో నిర్వహిస్తున్నామని దీనికి ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అహ్మద్ అలీ, ఇమామ్ హుస్సేన్, మనీషా గోతి, రిజ్వానా అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

### సాయి నాధుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: సుచిత్ర బ్యాంక్ కాలనీలో ఉన్న శ్రీ శిరిడి సాయి నాధుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మే నెలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వచనం రక్షాబందనం మృత్సంగ్రహణం అంకురార్పణ దీక్షా స్వీకరిణ, మే 2వ తేదీ గణపతి పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠ ద్వార పూజ గణపతి హోమం, రుద్రహవనం, పూర్ణాహుతి, సాయంత్రం ఆదివాస హోమం, పూర్ణాహుతి, జల, క్షీర ఆదివాసం, తీర్థ ప్రసాద వితరణ. 3వ తేదీ ద్వార పూజ, యాగశాలలో మహాలక్ష్మి హోమం, మన్యుసూక్త హవనం పూర్ణాహుతి, అభిషేకం, సాయంత్రం యాగశాలలో అదివాసం హోమాలు, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణం, ధ్యాన్య, ఫల, పుష్ప శయ్యధివాసము నిర్వహిస్తారు. 4వ తేదీన ద్వారపూజ యాగశాలలో ప్రాణ ప్రతిష్టా న్యాస హోమం, మహాపూర్ణాహుతి, ఉదయం 09:05గంటలకు సుముహూర్తమున విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ ఆరాధన స్వామి దర్శనం కుంభ ప్రోక్షణ వేద ఆశీర్వచనం. మధ్యాహ్నం హారతి తరువాత మహా ప్రసాదం అన్నదాన వితరణ నిర్వహిస్తానమి కమిటీ సభ్యులు తెలిపారు.

## దైవ ప్రార్థన ద్వారానే మానసిక పరిపక్వత.. మనశ్శాంతి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**రుడామిస్త్రినగర్‌లోని కురు మరియమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు తంగవేలు, చిన్నస్వామి, ఆర్ముగం, జగన్,అంబి, జయచంద్రన్, తమిళ్‌శ్రీకాంత్, చంద్రశేఖర్, గోపి, శివకుమార్, బాస్కర్**

కుత్బుల్లాపూర్, మార్చి 20 ప్రభాతవార్త: దైవ ప్రార్థన ద్వారానే మానసిక పరిపక్వత, మనశాంతి లభిస్తుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ రొడామిస్త్రినగర్‌లోని కురుమరియమ్మ ఆలయ వార్షికోత్సవ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, శ్రమశక్తి అవార్డుగ్రహీత ఎత్తరి మారయ్యలతోపాటు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలయ కమిటీ అధ్యక్షులు తంగవేలు, చిన్నస్వామి, ఆర్ముగం, జగన్,అంబి, జయచంద్రన్, తమిళ్‌శ్రీకాంత్, చంద్రశేఖర్, గోపి, శివకుమార్, బాస్కర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ ప్రత్యేకపూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయ కులు బసవరాజు, న్యూ ఎల్‌బి.నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు కె.వెంకటేశ్‌గౌడ్, శేఖర్‌రావు, న్యాయవాది కమలాకర్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మెన్ వేణుయాదవ్, గాజులరామారం గోవర్థన్‌రెడ్డి,రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్ గుప్తా, మహేశ్ ఆలయ కమిటీ అధ్యక్షులు తంగవేలు, సభ్యులు చిన్నస్వామి, జగన్, ఆర్ముగం, అంబి, జయచంద్రన్, చంద్రశేఖర్, గోపి, తమిళ్ శ్రీకాంత్, శివకుమార్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్‌బాబా శోభయాత్ర



**శోభయాత్రలో పాల్గొన్న సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త**

అఫ్జల్‌గంజ్,మార్చి 20ప్రభాతవార్త: నగరంలో బుధవారం ఏకాదశిని పురస్కరించుకుని పలుచోట్ల నుంచి శ్యామ్‌బాబా శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. గోషామహల్ నియోజకవర్గంలోని పలు స్వచ్ఛందసంస్థలు, దేవాలయాలనుంచి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉత్తరభారతీయులు కుటుంబసమేతంగా చేతులల్లోజెండాలను పట్టుకుని కాచిగూడలోని వీరన్నగుట్టపై ఉన్న శ్యామ్ బాబా మందిరానికి శోభయాత్రకు బయలుదేరారు. పలుచోట్ల స్వాగత వేదికలను వేసి శోభయాత్రలకు స్వాగతంపలికారు.తెలంగాణ భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో శోభయాత్రగా బయలుదేరారు.ఈకార్యక్రమంలో సేనారాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,సిటి అధ్యక్షులు రాజారాంఆశీష్‌వ్యాస్ పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: సుచిత్ర, శ్రీ రాఘవేంద్ర కాలనీ, శ్రీ హరిహర క్షేత్రము అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 22వ తేదీన శ్రీశ్రీశ్రీ వినాయక, రాఘవేంద్ర స్వామి సుబ్ర హ్మణ్య స్వామి, మాలికపురదేవి సహిత పంచలోహ శ్రీ అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆదాయం రూ.లక్ష12వేల953



**హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది**

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం హుండి లెక్కింపు బుధవారం జరిగింది. నెల రోజులకుగాను ఆలయానికి రూ.లక్ష12వేల953 ఆదాయం లభించింది. ఆలయం ఈవో మాచర్ల దేవనాథం, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. అర్చకులు బుగ్గల శ్రీపతిశర్మ, కె.వెంకటాద్రి, కె.కృష్ణమూర్తి, ఆచారి, శివ పాల్గొన్నారు.

### ఒంటింటి మహిళలకు రూ.2వేలు అమలు కాకపోవడం సిగ్గుచేటు

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజుల పూర్తి అయినా కూడా ఇంతవరకు 'చేయూత' పథకం కింద రూ.2వేలు ఒంటరి మహిళలకు ఇప్పటికీ ఇవ్వకపోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరిగిరి శ్యామ్ విమర్శించారు. బుధవారం రామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ఆచరణ సాధ్యంకానీ హామీలను గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని పూర్తిగా తుంగలోకి తొక్కిందని, ఒంటరి మహిళలు ఎంతో ఆశగా తమకు రూ.2వేలు వస్తాయని ఆశపడ్డారని, కానీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఆ విషయంపై దృష్టిని కేంద్రీకరించకపోవడం పేద ఒంటరి మహిళలను మోసం చేయడమేనని విమర్శించారు.

# బేగంపేట ఫ్లై ఓవర్‌పైన రోడ్డు మధ్యలో గోడ ఉంది చూసుకుని ప్రయాణించండి

**ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు**

**ఇంచార్జి ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ సుబ్బరాయుడు**

**వార్త ప్రభావం**



బేగంపేట ఫ్లై ఓవర్ పైన ఇక్కడ గోడ ఉంది.జాగ్రత్తగా చూసుకోండి అంటూ సూచిస్తూ ఏర్పాటు చేసిన (మానెక్విన్) పోలీసు బొమ్మ

బేగంపేట మార్చి 20,ప్రభాతవార్త: నగరంలో నిత్యం ప్రయాణాలు సాగించే ప్రజల (వాహనదారుల) ప్రాణాలే ముఖ్యమని వారి ప్రాణ రక్షణకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడతామని ఇంచార్జి ట్రాఫిక్ అడిషినల్ కమీషనర్ సుబ్బరాయుడు అన్నారు.బేగంపేట ఫ్లై ఓవర్ పైన రోడ్డు రెండుగా విడిపోయే ప్రాంతంలో రోడ్డు మధ్యలో తక్కువ ఎత్తులో ఉన్న డివైడర్ ను గుర్తించలేక పోతున్న వాహనదారులు తరచూ అదే ప్రాంతంలో ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ ప్రమాదాలలో వారు తీవ్రంగా గాయపడుతున్నారు.ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలపై వార్త హైదరాబాద్ మినీలో లో జనవరి 6న అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టిన కారు.బెలూన్స్ ఓపెన్ తప్పిన ముప్పు,, 7న ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా., అనే కథనాలు ప్రచురిత మయ్యాయి.ఈ కథనాలపై స్పందించిన నార్త్ జోన్ ట్రాఫిక్ 1 ఏసీపీ జి.శంకరరాజు వరుణ్ మోటార్స్ షోరూం యజమాన్యంతో చర్చించి ప్రమాదాలు జరుగుతున్న బేగంపేట ఫ్లై ఓవర్ డివైడర్ పైన (మానెక్విన్) ట్రాఫిక్ కానిస్టేబుల్ బొమ్మను ఎత్తులో ఏర్పాటు చేయించారు.ఈ బొమ్మ కుడి చేతిలో గోస్లో అనే ముందస్తు సూచన రాసి ఉంది.బొమ్మ పైన ఇక్కడ రోడ్డు రెండు వైపులకు ఉంది.గమనించండి అంటూ వాహనదా రులకు సూచించే విధంగా ఏర్పాటు చేసారు.ఈ బొమ్మను ఇంచార్జి ట్రాఫిక్ అడిషినల్ కమిషనర్ సుబ్బరాయుడు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ ట్రాఫిక్ 1 ఏసీపీ శంకరరాజు, వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఆర్.సీ.రాజు, జిఎం కృష్ణకుమార్,బిఎం సుమంత్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన తీగల

సరూర్‌నగర్, మార్చి 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డిలు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిశారు. మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన తమ అనుచరవర్గమైన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారు వేం నరేందర్‌రెడ్డిని అదే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బొర్ర జగన్‌రెడ్డి, మద్ది కరుణాకర్‌రెడ్డి, ఖిలా మైసమ్మ టెంపుల్ మాజీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, నాయకులు బేర బాలకిషన్, దూడల సుధాకర్‌గౌడ్, ఆకుల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంచి ఫలితాలు సాధిస్తుంది

**కమ్మసంఘ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు రవిశంకర్**



తెలంగాణ రాష్ట్ర కమ్మసంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి అభినందిస్తున్న దృశ్యం.చిత్రంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, రాష్ట్ర కమ్మసంఘ ఉపాధ్యక్షులు బొడ్డు రవిశంకర్

కుత్బుల్లాపూర్, మార్చి 20 ప్రభాతవార్త: తెలంగాణలో అత్యధికశాతం ఉన్నకమ్మ కులస్థుల్లో ఒకరికి ఎం.పి. టికెట్ ఇవ్వడంద్వారా కాంగ్రెస్ మంచిఫలితాలు సాధిస్తుందని కమ్మసంఘ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు రవిశంకర్ విజ్ఞప్తిచేశారు. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి యనుమల రేవంత్‌రెడ్డిని, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరిలతో కలిసి ముఖ్యమంత్రిని సత్కరించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ కమ్మసంఘ నేతలు ప్రధాన కార్యదర్శి బొబ్బారంగారావు, వీరబాబు, దిలీప్‌చౌదరి, శివరామప్రసాద్ లతోపాటు పెద్దఎత్తున కమ్మసంఘ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సత్కరించారు. ఈసందర్భంగా కమ్మసంఘ కమ్మ కార్పొరేషన్ ఏర్పాటును పురస్కరించుకుని నగరంలో భారీ స్థాయిలో బహిరంగసభ ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిపారు. సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ముఖ్య అతిధిగా పాల్గొనాలని వారు విజ్ఞప్తిచేశారు. కమ్మ సామాజిక వర్గానికి ఒక లోక్‌సభ స్థానాన్ని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిరుపేద, సామాన్య, మధ్య తరగతి కమ్మ సామాజిక వర్గ అభ్యున్నతికి గానుమరింత చేయూత నివ్వాలని వారు విజ్ఞప్తిచేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంతి త్వరలో పూర్తి సహాయ, సహకారాలను అందిస్తానని హామీఇచ్చినట్లు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు రవిశంకర్ తెలిపారు.

## న్యాయం చేయండి



వినతిపత్రం అందిస్తున్న కుటుంబ సభ్యులు

నిజాంపేట్, మార్చి 20, ప్రభాతవార్త: ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో గత సంవత్సరం డిసెంబర్‌లో సి. గోరంట్ల కరెంట్ షాక్ తగిలి చనిపోయాడు. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు ఆర్థికంగా తమను ఆదుకోవాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్ఎంసి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డిలను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణన్న, కృష్ణదాసు, ధర్మన్న, గోవింద్, చిన్న చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వలస పక్షులే పార్టీని వీడుతున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కోడూరు శ్రీదర్‌సాగర్

మెహిదీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీలోకి వలసొచ్చిన నేతలే పార్టీని వీడుతున్నారని, వీరి వల్ల పార్టీకి ఎలాంటి నష్టము లేదని ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ నాయకులు కోడూరు శ్రీదర్‌సాగర్ అన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడే అన్నచందంగా నాకుల తీరు ఉండడం సిగ్గుచేట న్నారు. కార్వాన్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో బుధవారం గుడిమల్కాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కోడూరు శ్రీదర్‌సాగర్ పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలంగాణ అభిమానులు, యువకులు ఉద్యమ సమయంలో కేసులకు, లాఠీ దెబ్బలకు ఓర్చుకొని ఉద్యమం చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ సాధించి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇతర పార్టీల నుంచి అనేక మంది వలస నేతలు పార్టీలోకి వచ్చి పదవులను అనుభవించారన్నారు. అయినా ఉద్యమకారులు ఏనాడు పార్టీని వీడలేదని గుర్తు చేశారు. నేడు అధికారం కొల్పోగానే వలస నేతలు అధికార దాహంతో తమ వ్యాపారాలు, ఆస్థులను కాపాడుకోవడంతో పాటు భూకబ్జాలు చేయడానికి పార్టీని వీడుతున్నారని విమర్శించారు.సమావేశంలో పట్లూరి రఘు, కె. శేఖర్, బి.రాజేశ్వర్, యాదగిరి, రేణుక, లావణ్య, శ్రవంతి, మంజులలు ఉన్నారు.

## పుకార్లను నమ్మవద్దు.. బిఆర్ఎస్‌లోనే కొనసాగుతాం : నివేదిత

కంటోన్మెంట్,మార్చి 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వివిధ పార్టీలలో చేరబోతున్నట్లు వచ్చే పుకార్లను ప్రజలు ఎవరు నమ్మకూడదని కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య సోదరి, బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డిలు తెలిపారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యల కుటుంబానికి చెందిన నివేదిత,కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులతో పాటు బిఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లబోతున్నట్లు వచ్చిన పుకార్లను వారు ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశీసు ్సలతో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. ఇతర పార్టీలో చేరు ప్రసక్తే లేదన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నా లేక పోయినా బిఆర్ఎస్ పార్టీలోనే కొసాగుతామన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి ఎలక్షన్ కమిటీ క్యాంపెనింగ్ ఇన్‌చార్జిగా దేవర శ్రీనివాస్

మెహిదీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త : హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి ఎలక్షన్ కమిటీ క్యాంపెనింగ్ ఇన్‌చార్జిగా కార్వాన్ నియోజకవర్గానికి చెందిన ఆపార్టీ సీనియర్ నాయకులు దేవర శ్రీనివాస్ నియమితులైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్‌లో మజ్లిస్‌ను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్‌ను అరికట్టడానికి అవగాహన పెంచాలి

చిక్కడపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: ఎయిడ్స్ మహమ్మారిని అరికట్టడానికి స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన పెంచే విధంగా ర్యాలీలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ ఎం.రమేశ్ పిలుపునిచ్చారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో 'ఎయిడ్స్ అవగాహన సదస్సు' జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పినపాటి ప్రసాద్, ఎం.రమేశ్ మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స వ్యాధి ఏ విధంగా ప్రభలుతుంది, సంక్రమించే తీరు, నివారణ మార్గాలు వంటి అంశాలపై అవగాహన పెరగడంతో పాటు వైరస్‌ను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు మందులు అందుబాటులో రావడం వల్ల ఉద్రిక్తతలు చాలావరకు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల నుంచి డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు వివిధ కళాశాలల నుంచి హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులకు తగిన సలహాలను, సూచనలతో ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారులు వారిలో అవగాహన కల్పించి ప్రయత్నంచేశారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి



రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన దీపక్ జాన్‌ను అభినందిస్తున్న దృశ్యం

చార్మినార్,మార్చి 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దీపక్ జాన్‌ను బుధవారం పలువురు కలిసి శాలువ కప్పి సన్మానించి అభినందించారు.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని హైదరాబాద్ పార్లమెంట్ నాయకులు రామ్నాధ్ అన్నారు.ఈకార్యక్రమంలో బుర్ర గళ్ల కాలేబ్ రాజ్,టిడిఎస్ మని,సిస్టర్ పరిమళతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళామూర్తులకు సన్మానం ఒక అపూర్వ ఘట్టం

**మొదటి పేజీ తరువాయి..**

డా. మహ్మద్‌రఫీ, కుసుమభోగరాజు, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, రామకృష్ణ, కె.హరినారాయణరెడ్డి తదితరులతో కలిసి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి, సి.విజయలక్ష్మిశర్మ, డా. వనజ ఉదయ్, డా. జయప్రద రామమూర్తి, ఎస్.విజయ, పి.అపర్ణ, డా. కె.స్వరూపరెడ్డి, డా. నిరుపమ సునేత్రిలను ఘనంగా సత్కరించి శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలను, కె.వి.రావు దంపతులకు శోభన్‌బాబు సేవాపురస్కారం ప్రదానంచేసి అభినందించారు.

### ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఈనెల 18న రమేశ్ అనే ఆటో డ్రైవర్ మలక్‌పేటలో ఆత్మహత్య చేసుకున్నారని, ఇంకా ఎంత మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునేపరిస్థితి ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటివరకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 40 మంది మరణిం చారని, ఉచిత బస్సుల వల్ల ఆటోడ్రైవర్లకు వ్యాపారం తగ్గిపోయిందని, ఉచిత బస్సు సౌకర్యాన్ని తాము వ్యతిరేకించడం లేదని, కాని ప్రభుత్వ విధానం వల్ల ఆటోరంగంపై ఆధారపడి జీవిస్తున్న వారి బ్రతుకులు బజారునపడ్డాయన్నారు.

### బీసీ భాగస్వామ్యం లేకపోతే సామాజిక న్యాయం ఎలా సాధ్యం

**బీసీ రాజ్యాధికార సమితి**

చిక్కడపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: సబ్బండవర్గాల మద్దతుతో సామాజిక న్యాయమే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో బీసీలకు సమాన అవకాశాలు లేక సామాజిక న్యాయం కుంటు పడుతోందని బీసీ నాయకులు, ఉద్యమకారులు వాపోయారు. బుధవారం బాగ్‌లింగంపల్లి బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో బీసీ నాయకులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, నిరుద్యోగులు, ఆర్టీసి కార్మికులు, తమకు ప్రభుత్వ పదవులు దక్కాల్సిన వాటిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు దొంత ఆనందం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, మహిళా కన్వీనర్ బోనం ఊర్మిళ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ స్వామి, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు నీలం వెంకటేశ్, సమితి వ్యవస్థాపక సభ్యురాలు దోనేటి కృష్ణలత, గ్రేటర్ అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి గోషిక స్వప్న, మీడియా కార్యదర్శి మారేపల్లి లక్ష్మణ్, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ తులసీ శ్రీమన్, బీసీ నేతలు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, గజవెల్లి మధుసూదన్, సుధాకర్, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కాలసముద్రం సుధాకర, వీరాస్వామి యాదవ్, దామరకొండ కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి పెండెం నాగభూషణం పాల్గొన్నారు. దాసు సురేశ్ మాట్లాడుతూ ప్రభుత్వపాలనలో తాము భాగస్వాములమేనని నినదించారు. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వం 17 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. తాము ప్రభుత్వానికి నివేదించిన వెంటనే బీసీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 8వేల కోట్లు కేటాయించడం, బీసీ, ఎసీస,ఎస్టీ, మైనారిటీ, రెసిడెన్షియల్ గురుకులాలకు సమీకృత భవనాలను ఏర్పాటు చేయడం 30వేల ఉద్యోగాలు భర్తీ తదితర అంశాలను త్వరితగతిన 100 రోజుల్లో పూర్తిచేసిన సిఎం రేవంత్‌రెడ్డికి తాము అభినందిస్తున్నామన్నారు.

## నౌహీరా షేక్‌పై ఎంఐఎం నేతలది విష ప్రచారం

**న్యాయవాది వరప్రసాద్**



సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్ తదితరులు

హైదరాబాద్, మార్చి 20,ప్రభాతవార్త: నౌహీరాషేక్ హైదరాబాద్ పార్లమెంట్ నుంచి పోటీచేయబోతున్న తరుణంలో ఆమెపై ఎంఐఎం నేతలు విష ప్రచారానికి పూనుకున్నారి వారిపై పరువునష్టం దావా వేస్తామని సుప్రీంకోర్టు న్యాయవాది, హీరాగ్రూప్ లీగల్ హెడ్ వరప్రసాద్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని హీరా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నౌహీరాషేక్ అరెస్ట్ అయినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హీరాగ్రూప్‌కు సంబంధించిన ఆస్తులను అమ్మి ఇన్వెస్టర్లకు బకాయిలు చెల్లించాలని అధినేత్రి నౌహీరా షేక్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ప్రయత్నాలను అడ్డుకునేందుకు కొంతమంది తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు. నౌహీరా షేక్‌పై ఈడీ చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుండగా సదరు కోర్టువెబ్‌సైట్‌లోనే వివరాలు నమోదు చేసి తప్పుడు ప్రచారానికి కారణయమయ్యారని ఆరోపించారు. ఈచర్య తీవ్రమైన నేరమని దీనిపై తక్షణమే నాంపల్లి సెషన్స్‌కోర్టులో సంప్రదించగా అక్కడి సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళనకు గురైనట్లు ఆయన తెలిపారు. అయితే తీర్పు రావడానికి మూడురోజుల ముందు షార్ట్‌ఆర్డర్ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నౌహీరా షేక్ అరెస్ట్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ప్రారంభిచారన్నారు.

## నేడు బండ్లగూడ కార్పొరేషన్‌లో అవిశ్వాస పరీక్ష

**- నెగ్గుతుందా? వీగుతుందా? అన్న దాన్నిపై కొనసాగుతున్న ఉత్కంఠ**

**- క్యాంపు నుంచి నేరుగా సమావేశంకు వస్తున్న అసమ్మతి కార్పొరేటర్లు**



నార్సింగి, మార్చి 20 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలో ఉన్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో నేడు జరుగనున్న "అవిశ్వాస" పరీక్ష నెగ్గుతుందా? వీగుతుందా? వాయిదా పడుతుందా? అన్న ఉత్కంఠత కొనసాగుతుంది. ఈ కార్పొరేషన్‌లో మొత్తం 22.మంది కార్పొరేటర్లు ఉండగా, ఇందులో ఒకరు చనిపోయారు. మిగిలిన21.మందిలో 16.మంది కార్పొరేటర్లు ఓ వర్గంగా ఏర్పడి మేయర్ మహేందర్‌గౌడ్ ఒంటెద్దు పోకడలు, అవినీతి పాలనకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకొని పార్టీలకు అతీతంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి మేయర్‌పై అవిశ్వాస తీర్మణం పెట్టాలని లిఖితపూర్వకంగా కోరారు. గతంలో 34.రోజుల తరువాత అనగా ఫిబ్రవరి 16.వ,తేదీన అవిశ్వాసం సమావేశంను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అవిశ్వాసం వద్దని, క్యాంపులోని కార్పొరేటర్లు తిరిగి రావాలని, నామాట వినకుంటే రాజకీయంగా ఇబ్బంది పడుతారని స్వయంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి హెచ్చరించినా ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. కొందరు సీనియర్ నేతలతో బేరసారాలు నెరపినా, రూ.కోటి ఇస్తామని ఆశ చూపినా క్యాంపులోని కార్పొరేటర్లు మెట్టు దిగలేదు. కార్పొరేటర్లు రాకపోవడంతో మేయర్ 30.రోజులలోపే అవిశ్వాస పరీక్షను పెట్టాలని, గడువు దాటిన తరువాత ఎలా నిర్వహిస్తారని, అవిశ్వాసంను వాయిదా వేయాలని కోర్టును ఆశ్రయిచిండంతో అప్పట్లో కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. అధికారులు కోర్టు స్టే ఆర్డర్ కాపీని చూపించి అవిశ్వాసంను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అధికారుల తీరుపై అసమ్మతి కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు న్యాయం చేయాలని కోరుతూ మళ్లీ అసమ్మతి కార్పొరేటర్లు 16.మంది కలెక్టర్‌ను కలిసి కోరారు. దీంతో ఈ నెల 21.వ,తేదీన అవిశ్వాస పరీక్ష ఉంటుందని అధికారులు ప్రకటించగానే అసమ్మతి కార్పొరేటర్లు మళ్లీ క్యాంపులకు వెళ్లారు. కార్పొరేషన్ పరిధిలో ఈ సారైనా అవిశ్వాసం సవ్యంగా జరుగుతుందా? మళ్లీ వాయిదా పడుతుందా? అన్న చర్చలు కొనసాగుతున్నాయి. మేయర్ పీఠంను కాపాడుకునేందుకే మహేందర్‌గౌడ్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని, కార్పొరేటర్ల ఆశలపై మళ్లీ నీళ్లు చల్లే ప్రక్రియనే కొనసాగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**అవిశ్వాసానికి అన్ని ఏర్పాట్లు చేశాము : కమీషనర్**

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 11.గంటలకు మేయర్‌పై 16.మంది కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాస పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామని కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వాహణకు కావాల్సిన అన్ని రకాల సరంజామాను సిద్ధం చేసినట్లు వివరించారు. కార్పొరేటర్ల మద్దతు అవిశ్వాసానికి అనుకూలంగా ఉంటే నెగ్గుతుందని, కార్పొరేటర్ల సంఖ్య తగ్గితే వీగిపోతుందని తెలిపారు. ఈ అవిశ్వాస పరీక్షను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని, ఎవరు ఎవరికి మద్దతుగా నిలిచారో? ఎవరు నెగ్గారో? ఎలాంటి చర్చలు జరిగాయో అన్నింటిని వీడియో తీసి ఉన్నతాధికారులకు అందజేస్తామని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు.

# 29న టి-హబ్‌లో నేషనల్ బిజినెస్ లీడర్స్ అవార్డ్ ప్రదానోత్సవం



లోగోను ఆవిష్కరిస్తున్న సి.హెచ్.భద్ర. చిత్రంలో చల్లారి శ్రీనివాస్

సైఫాబాద్, మార్చి 20 ప్రభాతవార్త: వ్యాపార రంగాల్లో యువతకు మెలుకువలలో శిక్షణ ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహిస్తున్న ట్యాక్ ఫైలింగ్ ఫౌండర్ ఇండియా సంస్థ ఈ నెల 29న నగరంలో 'నేషనల్ బిజినెస్ లీడర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఆ సంస్థ ఫౌండర్, సిఇవో చల్లూరి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదాపూర్‌లని టి-హబ్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగు తుందన్నారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన లోగోను ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సి.హెచ్.భద్రతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార వేత్తలు ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అవార్డుల ప్రదానోత్స వంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, సీతక్క, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మూడు రాష్ట్రా ఇన్‌కాం ట్యాక్ కమిషనర్ జీవన్‌లాల్, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్, జస్టీస్. బి.చంద్రకుమార్, ప్రముఖ గాయని విమలక్క తదితరులు పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో నేషనల్ ఓబిసి నేత రాంప్రకాష్ మాలి, ఎంబీసి నేత ప్రదీప్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తోడుగా ఉంటుంది: బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నిరంతరం తోడుగా ఉంటుందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బాలాజీ నగర్ డివిజన్ కైతలాపూర్, కాముని చెరువు, సేవాలాల్ నగర్, రాఘవేంద్ర సొసైటీ బస్తీలో సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్, టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, శేరి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

**వార్త CLASSIFIEDS**

**FOR SALE**

★ 4BHK ఫ్లాట్ సేల్ : 3200 Sft. 10వ అంతస్తు, సేథి టవర్స్, సోమాజిగూడ నుండి హుస్సేన్‌సాగర్ యొక్క అద్భుతమైన దృశ్యం. 9000668688ని సంప్రదించండి.

(Ro.No. 55107)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**PUBLIC NOTICE**

It is to inform you to the General Public at large that My Client Sri Y.Chandra Mohan S/o. Nageshwara Rao R/o. Flat No.301, B-14, Prajay City, Miyapur, Serilingampally Mandal, Rangareddy District was the owner and possessor of the Flat No.301, Block No.14, Sy.Nos. 23P, 24 & 25, Prajay City Apartment, Hafezpet Village, Serilingampally Mandal, Rangareddy District and he lost the link document of the above Schedule of Property i.e., Registered Sale Deed No. 1022/2002, Dated 12-02-2002, on the file of the SRO, Balanagar while he was proceeding from Allwyn X Road to Miyapur through Public transport while time he misplaced plastic cover which contain the above said Original Document. Thereafter my client also given complaint to Miyapur Police Station and accordingly the police were also issued Non Traceable Certificate to that effect. But my client by oversight did not given any publication in respect of the lost of above said Original Document. My client appeal to the public that if anybody found the above said Original Document handed over the same to my client's address or at my office. If anybody is claiming the above said property approach my client or at my office with all the concerned documents within 7 days from the date of this publication.

S. Chandra Sekhar
Advocate
H.No.83-191/136(188/C), Vengal Rao Nagar Colony, Hyderabad - 500 038.
Mobile : 92 47408839

**PUBLIC NOTICE**

To whomsoever it may concern. The General Public is hereby informed that, my client Puli Sunitha,C/o P.Kantha Rao, R/o. H.No.122-6-592, Sastry street, Rajamundary, East Godavari District is intending to purchase open plot bearing No.254-A, Admeasuring an area of 250 Sq.Yards, or its equivalent to 209 Sq.Mtrs, forming part of component block of land bearing Survey No.60, 74,75 ad 76 situated at Munuganoor Village, Abdullapurmet Revenue Mandal formerly Hayathnagar Revenue Mandal), Rangareddy District under Turkayamjal Municipality bounded by : North Plot No.254-B, South: Plot No.253, East : Plot No.314, West : 30" Road from it's owners and possessors Sri Thanneru Venakat Rao, S/o T.Venkateshwaruu R/o H.No.3-9-441/1, Bethastha Colony, Near Kakatiay School, Mansoorabad, Rangareddy District-500068., purchased under Regd. Sale Deed 2898/2022 in case anybody has got any claim over the said property or objection over the above property in as to my clients intention to purchase may contact the undersigned in the below mentioned address within one week from the date of this Publication with their objection if any along with supporting material documents. Otherwise my client shall proceed with the proposed sale transaction with the above named person treating the said property as free from third party claims. Any claim or objection thereafter shall not be binding on my client.

BONAGUDAM SHYAM
Advocate.
HYDERABAD.
Tel: 9849617108.

**IN THE COURT OF THE HON`BLE XIV ADDL. CHIEFJUDGE, CITY CIVIL COURT, HYDERABADAT : HYDERABAD**
**O.S.No. 69 of 2024**

**Between :**
ByreddyVenkateshwara Reddy & anr .....**Plaintiffs**
**And**
T.Radhakrishna&anr .....**Defendants**

**NOTICE**

To,
**All Concerned**

Please take notice that, Plaintiffs herein have filed the above suit for Declaration to declare Plaintiffs No.1& 2as legal heirs of the Late.Smt. NareddulaSayamma.If anyone has any objections, make it convenient to appear on 02-04-2024 at10.30 A.M. before the above Hon`ble court either in person or through your advocate/s, failing which the matter will be decided as per law.

**SCHEDULE OF PROPERTY**

All that part and parcel of the house bearing H.No.16-11-16/241(ground floor) &H.No.16-11-16/241/A (first floor) along with annex building, Plot no. 241, admeasuring 443Sq.yrds in survey no.13/1,Sripuram Colony, Malakpet, Hyderabad and bounded by: NORTH : 30` feet Road. SOUTH : Plot No.242. EAST : 30` feet Road . WEST : Plot No.256.

**( By order of the court )**
**VIKAS MADHIKAR,**
Advocate,
H.No.1-5-706,
New Maruthinagar, Kothapet,
Hyderabad. **Cel No.9848063512**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Mr.Peddi Potharaju, son of Mr.Peddi Sarabhandi Raju, aged about 35 years, Occ: Pvt.Employee R/o. Flat No.14, on ground floor of Block-E, of "Majestic Mansion Court", Municipal No.1-11-200/E/14, in Survey Nos.75, 76 & 80, at Begumpet, Hyderabad, Telangana. My client is the owner of Flat No.14, on ground floor of Block- E, of "Majestic Mansion Court", in premises bearing Municipal No.1-11-200/E/14, in Survey Nos.75, 76 & 80, having plinth area of 613.75 Sq.ft., along with an undivided share of land 42.72 Sq.yds., out of 8896 Sq.yds., situated at Begumpet, Hyderabad, having purchased the same from Mr.S.Purushotham Reddy vide a Sale Deed registered as document No.4863/2023, dt.15.09.2023. My client submits that the previous owner has lost the cover carrying original link Sale deed No. 5485/1991, dt.28.12.1991 in favour of Mr.S.Purushotham Reddy. If any person/ persons, has found and deals with the above said property in leu of the lost of original link document or finds/has found the said documents or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

**Mr.J.Madhu**
Advocate,
Opp. Secunderabad Nursing Home Hospital,
West Marredpally,
Secunderabad - 500026
Mobile – 9701491434

**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE AT : MALKAJGIRI**
**O.S.No. 202 OF 2024**

**BETWEEN:-**
1) Smt.KARNAM SAROJAMMA, W/o. late. KARNAM SRI GIRI RAO, Aged about 84 years, Occ: House Hold,
2) Sri. KARNAM KESAVA MURTHY, S/o. late. KARNAM SRI GIRI RAO, Aged about 58 years, Occ: Private Employee, Both are residing at H.No.10-183, Vasanthapuri Colony, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
3) Smt.ANURADHA DESHPANDE, W/o. RAMESH DESHPANDE, D/o late. KARNAM SRI GIRL RAO, Aged about 35 years, Occ: House wife, H.No.10-245/3/1, Vasanthapuri Colony, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.

**...PLAINTIFFS No.1 to 3**
**AND**

I. The Tahasildar, Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
2. The All Concerned

**...DEFENDANTS**

Sir / Madam,
Please take notice that the above Plaintiffs has filed the above OS for declaration of LEGAL HEIR against the defendants and the same Hand posted on **27-03-2024 (WEDNESDAY)** for appearance, if any one have any kind of objection or claims against the Plaintiffs kindly make it convenient present before the Hon'ble Court at 10.30am personally or through Advocate, if you fail/s to appear the matter will be decided Exparty.

**/By the Order of the Honble Court//**
**(Amt. R.RANJEETHA)**
Advocate
Cell No.9396579936
O/o.29-391/250, Vajpayee Nagar
Neredmet, Malkajgiri, M.M.Dist.56



బెల్లయ్య నాయక్ ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

## పోరాట యోధుడు బెల్లయ్య నాయక్

### గిరిజనాభివృద్ధి సంస్థచైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం

**నందిగామ, మార్చి 20,ప్రభాతవార్త :** ఆదివాసి గిరిజన హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసి విభాగం అధ్యక్షుడుగా కొనసాగుతున్న బెల్లయ్య నాయక్ రాష్ట్ర గిరినాభివృద్ధి సంస్థచైర్మన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడంపట్ల రాష్ట్ర ఎల్‌హెచ్‌పి ఎస్ సీనియర్ నేత ఇస్మూలనర్వ మాజీ సర్పంచ్ మిట్టునాయక్‌తోపాటు పలువురు గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ఆపదలో సాపదలో కష్టాలో నష్టాల్లో తలుపు తట్టేవారికి అన్నా అంటే నేనున్నానని కొండంత భరోసా ఇచ్చి ధైర్యం చేప్పే బెల్లయ్య నాయక్ చైర్మన్‌గా ఎన్నిక కావడం అభినందనీయమని నందిగామ మండల గిరిజన నేతలు మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ తులసిరామ్ విస్లావత్ గోపాల్ జటావత్‌జాంప పాతులవత్‌కిషన్‌లు అన్నారు.

## ఆధ్యాత్మి చింతనతోనే ధర్మమార్గం

### జగద్గురు చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి



స్వామిజీకి పూజలు చేస్తున్న ధరూర్ సతీష్‌పాటిల్

**నందిగామ, మార్చి 20,ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతోనే ధర్మమార్గమని శ్రీ జగద్గురు డాక్టర్ చెన్న సిద్దరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి అన్నారు. శ్రీశైల గిరిరాజ సూర్య సింహాస నాధీశ్వరా 1008 జగద్గురు డాక్టర్ చిన్న సిద్దరామపండితారా ధ్య శివా చార్య మహాస్వామి వారి పాదపూజన శైలజ సోమేశ్వరప్ప దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలో చేగూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత ధరూర్ సతీష్ పాటిల్ పలువురు ముఖ్యనాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల : సిడిపివో



అవగాహన కల్పిస్తున్న సిడిపివో వెంకటేశ్వరమ్మ

**ధారూర్, మార్చి 20,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారమే కాకుండా తల్లులు ఇంటివద్ద పిల్లలకు పోషక విలువలు కలిగిన పదార్థాలను పెడితే వారికి ఎదుగుల ఉంటుందని సిడిపివో వెంకటేశ్వరమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగసమందర్ అంగన్‌వాడీ కేంద్రంలోని పోషక పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చినారులు పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ భాగ్యలక్ష్మీ జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రీతంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పోచారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 20, ప్రభాత వార్త:** తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన నాగరి ప్రీతంను పోచారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన వారిలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు తదితరులున్నారు.

## మంత్రిని కలిసిన మండల నాయకులు



మంత్రి పోగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన భీంభరత్ నాయకులు

**నవాబుపేట,మార్చి 20,ప్రభాతవార్త :** రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహనిర్మాణ శాఖమంత్రి పోగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి భీంభరత్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ నాయకులు సాయికుమార్ మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దు

**చేర్యాల (మద్దూరు),మార్చి 20, ప్రభాతవార్త**

ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికావోద్దని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. బుధవారం మద్దూరు మండలంలోని కొండపూర్ గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. యువకులు మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు గమనిస్తుండాలని, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సిఐతో మద్దూరు ఏఎస్సై జగదీశ్వర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**-ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి**
**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా**

**యాలాల మార్చి20,ప్రభాతవార్త :** రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా పేర్కొన్నారు. బుదవారం ఎంపిపి అధ్యక్షతన యాలాల మండల పరిషత్ సమావేశం హాలులో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగ వ్యవసాయ శాఖ అధికారి వివరాలు వెల్లడిస్తుండగా, అసంపూర్తి సమాచారంతో సమావేశానికి హాజరవ్వడంపై మాజీ ఎంపిపి కరణం పురుషోత్తంరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుబంధు. రైతుభీమా, పిఎం కిసాన్ యోజనా తదితర అంశాలను ఎజెండాలో ఎందుకు పొందుపరచలేదనికరణం ప్రశ్నించారు. అదేవిధంగా విధ్యుత్ శాఖ అధికారుల పనితీరుపై కరణంసమావేశంలో లేవనెత్తారు. రాఘవాపూర్ సబ్ స్టేషన్ నుంచి కోకట్ గ్రామ పంచాయతీకి కరెంటు సరఫరా జరగడం లేదని, ఈ విషయంలో కరెంటు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కరణం డిమాండ్ చేశారు. బెన్నూర్‌లో విధ్యుత్ స్థంబాలు మార్చాలని ఎన్ని సార్లు గగ్గోలు పెట్టినా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఎంపిటిసి సభ్యుడు లక్ష్మప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ




సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాలేశ్వర్‌గుపా

గ్రామాల్లో తాగు నీటి ఎద్దడినివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బోర్లు మరమ్మత్తులు చేపించాలన్నారు. నీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని ఆయన కోరారు. గంగాసాగర్ గ్రామ రైతులు ఎదురు చూస్తున్న 38 సర్వే నంబర్ల భూములకు మోక్షం కలిగేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామనిఎంపిపి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ పుష్పలీల. ఎడిఏరుద్రమూర్తి. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధులను స్మరించుకుందాం

### భగత్‌సింగ్ వర్ధంతి సభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ
### పిడిఎస్‌యూ అధ్యక్ష,కార్యదర్శి జైపాల్, శ్రీకాంత్



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న పిడిఎస్‌యూ నాయకులు.

**చేవెళ్ల, మార్చి 20 ప్రభాతవార్త :** స్వతంత్ర సమరయోధులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని పిడిఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శి జైపాల్, శ్రీకాంత్‌లు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని పిడిఎస్‌యూ, పివైఎల్ సంఘాలుగా పిలుపునిస్తున్నాం అని అదేవిధంగా మోడీ ప్రభుత్వ ఫాసిస్టు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, దేశ రైతాంగం పై బీజేపీ ప్రభుత్వం జరిపిన కాల్పులను ఖండించాలని అన్నారు. నూతన జాతీయ విద్యా, విదానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. మార్చి 21 నుండి 30 వరకు జరిగే వర్ధంతులను నియోజకర్గ వ్యాప్తంగా వివిధ మండల కేంద్రాలలో సభలు, సదస్సులు నిర్వహించాలని దీనికి విద్యార్థులు, యువత అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంగూడ ఆశ్రమంలో దివ్యాంగులకు,అనాధలకు అన్నదానం

**శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త** జగ్గంగూడలోని హోంఫర్ ది డిజబుల్డ్ (ఆశ్రమం)లోని దివ్యాంగులకు, అనాధలకు తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్, ఆ పార్టీ నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత శామీర్‌పేట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో బిజెపి నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్ ను పంపిణీ చేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామ సమీపంలో ఉన్న హోంఫర్ డిజబుల్డ్ ఆశ్రమంలో సుమారు 290మంది దివ్యాంగులకు, అనాధలకు మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పుట్టిన రోజును పురస్కరించుకుని సేవా కార్యక్రమంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, వారికి వాటర్ బాటిల్స్ అందించినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్ తెలిపా రు. అదే విధంగ శామీర్‌పేటలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలోనూ ఈటెల పుట్టిన రోజును పురస్కరించుకుని రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్ ను పంపిణీ చేయటం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు కె. ఈశ్వర్‌గౌడ్‌తో పాటు బిజెపి జిల్లా మెడికల్ కన్వీనర్ డా. మంచినీళ్ల లక్ష్మణ్, బిజెపి నాయకులు కె. కరుణాకర్‌గౌడ్, గూడురు మాదవరెడ్డి, కె. సుభాష్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, విక్రమ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత వారు మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నివాసంకు వెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి

**చేవెళ్ల, మార్చి 20 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో ఎంపిపి మల్గారి విజయక్ష్మి రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఆరు మంది ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులతో సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఆయా శాఖల అధికారులు తమ ఎజెండాలను సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మాట్లాడుతూ...వేసవి కాలం సమీస్తుండడంతో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాత్రలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రత్యేకాదికారులకు ఆమె సూచించారు. అదేవిధంగా పది పరీక్షలు నడుస్తున్నందున పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంఈవో అక్బర్‌కు ఆదేశించారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో హిమబింధు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాటుసార విక్రయిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

**పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త:** నాటుసార తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ కిషన్ హెచ్చరించారు. పెద్దేముల్‌మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన హంగోల్ హీరా బాయి నాటుసార కాస్తుండటంతో ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని ఆమేను తదుపరి విచారణకోసం పెద్దేముల్ తహసిల్దార్ కిషన్ ఎదుట ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ సుల్తాన్ అహ్మద్ బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్‌మాట్లాడుతూ ఇక మీదట మళ్ళి ఇలాంటి చర్యలకు పాల్పడితే రూ. 2 లక్షల జరిమాన విధించడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చె సంక్షేమ పథకాలను నిలుపదల చేస్తామని హెచ్చరించారు.

## రైతు పోరాటాలను గుర్తించడం హర్షనీయం

**హుస్నాబాద్,మార్చి20,ప్రభాతవార్త**

రైతు పోరాటాలను కాంగ్రెస్ పార్టీ గుర్తించడం హర్షనీయం అని రైతు రక్షణ సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మాట్లాడు తూ ఢిల్లీలో దాదాపు 30వేల మంది రైతులు కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సూచించిన మేరకు 22 పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని ధర్నాలు చేస్తున్నారని వాటిని కేంద్రం ప ట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నేడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతు లకు మద్దతు ధరతో పాటు పంటలు నష్టపోయిన రైతులకు నెల రోజులలోపే పరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. రైతు పోరాటాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొము ఏరయ్య, భూమయ్య, సాంబమూ ర్తి, ఎల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### షాద్‌నగర్‌లో ఎంపీటీసీ, కౌన్సిలర్ల ఎన్నికల సన్నాహక సమావేశం
### హాజరైన మాజీ ఎమ్మెల్యే, జడ్పీటీసీలు, మాజీ జడ్పీటీసీ

**షాద్‌నగర్, మార్చి 20, (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, కౌన్సిలర్ల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, విశాలశ్రవణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీస శ్యాంసుందర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని, రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పరిస్థితి మునిగిపోయే నావలా తయ్యారయిందని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అన్నివర్గాలను మోసం చేసిందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని, తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపుతున్నారని, ప్రజలు మెచ్చిన పాలన అందజేస్తున్నామని అన్నారు. వచ్చే ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని, నియోజకవర్గ వ్యాప్తంగా 171 మంది ఓటర్లు ఉన్నారని, సుమారు 150 కిపైగా కాంగ్రెస్ పార్టీకి వస్తాయని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. అదేవి ధంగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఓట్లు పడే అవకా శం ఉందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయి పోయిందని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

### ఎమ్మెల్యే సమాక్షంలో భారీ చేరికలు

షాద్‌నగర్ పట్టణంలోని వీ కన్వెన్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, ఆయనతో పాటు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు యాదరిగి, శ్రీశైలం తదితరులు భారీగా పార్టీలోకి రావడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాశీనాథ్‌రెడ్డి, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రా జ్‌గౌడ్, పార్టీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎన్ఎన్ఆర్‌జీఐలో టెక్-ఫార్మా సంప్రతి

**ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో గురువారం టెక్, ఫార్మా సంప్రతి 2024 నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ డాక్టర్ సీవి. క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు డిజిపి-టిఎస్ఆర్‌టీసీ ఎ ండి విసి. సజ్జనార్ విచ్చేసి సంప్రతిని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం కె-హబ్ డైరక్టర్ డాక్టర్ అక్కినెపల్లి రఘురాంరావు గౌరవ అతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు.

## సంజయ్ హత్యకు వివాహేతర సంబంధమే కారణం

### అనతి కాలంలోని కేసును ఛేదించిన చెన్‌గోముల్ పోలీసులు
### హతుడు సంజయ్ భార్యతోపాటు మరో ఇద్దరు అరెస్ట్

**పూడూరు, మార్చి 20, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నేగూడకు చెందిన హరిజన సంజయ్ హత్యకేసును చెన్‌గోముల్ పోలీసులు అనతి కాలంలోనే ఛేదించారు. ఇందుకు హతుని భార్య అనిత(30), ప్రియుడు గోపాల్, మరోవ్యక్తి లాలు ప్రసాద్ కలిసి పథకం ప్రకారం అంతమొందించినట్లు తేల్చారు. పరిగి సిఐ శ్రీనివాస్, చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని మన్నేగూడాకు చెందిన హరిజన్ సంజయ్‌కు దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అనితతో గత 14 సంవత్సరాలకింద వివాహం జరిగింది. కొన్నాళ్లు వీరి సంసారం సాఫీగానే సాగిన తరువాత హతుడు సంజయ్ భార్య అనిత మేనమామకొడుకు (మేనబావ) దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాళ్లపురం గోపాల్‌తో అక్రమ సంబంధం ఏర్పరుచుకుంది. అయితే వీరి అక్రమ సంబంధానికి అడ్డుగా వస్తున్నాడన్న నెపంతో అనిత భర్త సంజయ్‌ను అంతమొందించాలని ప్రియుడు గోపాల్, పరిగి మండలం బర్కత్పల్లి గ్రామానికి చెందిన బల్ల లాలుప్రసాద్‌తో పథకం పన్ని ఈ నెల 17వతేది సాయంత్రం 6 గంటల సమయంలో మన్నెగూడ నుండి కారులో వికారాబాద్‌కు తీసుకు వెళ్లి మద్యం సేవించారు. అనంతరం అదేరోజురాత్రి సమయంలో పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి శివారులోని జిందతిలిస్మాత్ ఫాంహౌస్ మేయిన్‌గేట్ ఎదురుగా వచ్చి మళ్లీ మద్యాన్ని సేవించారు. అక్కడ ముందుగా అనుకున్న పథకం ప్రకారంగా గోపాల్(35), లాలు ప్రసాద్(38)లు సంజయ్‌పై రాయల్ స్ట్రాగ్ ఫుల్ బాటిల్‌తో వెనుకాలనుండి దాడిచేసి, కర్రతో కొట్టి హత్య చేసి పారి పోయారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకున్న చెన్‌గోముల్ పోలీసులు బుధవారం నిందితులను అరెస్టుచేసి జైలుకు తరలించినట్లు తెలిపారు.

## ఓటు హక్కు విలువను తెలుసుకోవాలి

**హుస్నాబాద్,మార్చి20,ప్రభాతవార్త :**

విద్యార్థులు ఓటు హక్కుతో పాటు ఓటు విలువను గురించి తెలుసుకోవాలని తహశీల్దార్ రవిందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పట్టణ కేంద్రంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఓటు హక్కు, విలువను గురించి అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమన్నారు. ఓటు హక్కు, వినియోగం, విలువలపై వారికి అవగాహన కల్పించారు.

## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**మొయినాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6,7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు (బిఎల్‌విసెట్) 2024..25 విద్యా సంవత్సరానికి గాను నోటిఫికేషన్ విడుదలైందని చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 23 వరకు ఉన్నట్లు వివరించారు. ఈ ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 21 ఉదయం పదకొండు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు రమాదేవి ఆ ప్రకటనలో తెలిపారు. మిగిలిన పూర్తి వివరాలకు తమ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని, అర్హులైన విద్యార్థులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

శంకరపల్లి గురుకుల పాఠశాల గురుకుల విద్యాలయాల్లో 6,7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి గాను బిఎల్‌విసెట్ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైందని శంకరపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి. జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 23 చివరి తేదీ కాగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21 ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ బి. జయమ్మ సూచించారు.

## దైవభక్తి మనిషిని సద్గుణ మార్గంలో నడిపిస్తుంది



పోచమ్మతల్లి విగ్రహప్రతిష్టాపనలో పాల్గొన్న పామెన భీమ్ భరత్

**మొయినాబాద్, మార్చి 20 ప్రభాతవార్త:** దైవభక్తి మనిషిని సద్గుణ మార్గంలో నడిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. బుధవారం మొయినాబాద్ మండలంలోని చిన్న షాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను సన్మానించి పోచమ్మ తల్లికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దైవభక్తి కలిగి ఉండడం మనిషికి మంచిదని, సంఘంలో గానీ సమాజంలో గానీ భక్తి కలిగి ఉండడం వల్ల ఇతరులకు హాని తలపెట్టరని అన్నారు. అనంతరం వీరితో పాటు చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, కాసరం మాజీ సర్పంచ్ చిన్నయ్య, శాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చల్ల సంతోష్‌రెడ్డి, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, నవాబు పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల నాయకులు సాయికుమార్, మహేందర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమానశ్రయంలో మల్లురవికి ఘన స్వాగతం



కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థి మల్లురవికి స్వాగతం పలుకుతున్న వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు

**ఆమనగల్లు, మార్చి20, ప్రభాతవార్త:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవికి శంషాబాద్ విమానశ్రయంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుండి కాంగ్రేస్ అభ్యర్థిగా మల్లురవి పేరును కాంగ్రేస్ పార్టీ ఖరారు చేసింది. గత వారం నుండి ఢిల్లీలో ఉన్న మల్లురవి తిరిగి స్వరాష్ట్రంకు వస్తున్న సంధర్బంగా పలువురు కాంగ్రేస్ నాయకులు విమానశ్రయంలో ఘన స్వాగతం పలికారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవుల ఆధ్వర్యంలో పలువురు పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో మల్లురవి గెలుపు సాధించి కాంగ్రేస్‌పార్టీ కంచుకోట చరిత్రను కొనసాగిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఖాదర్‌ఖాద్రి, పాలాది శ్రీను తదితరులు ఉన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ : ఎస్ఐ




పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్

**పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న సంఘటన పెద్దేముల్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో బుదవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం కందనెల్లి శివారులో రెండు ట్రాక్టర్లుటి ఎస్34 టిబి 7959, టిఎస్34హెచ్7723 తిరుగుతుండగా వాటిని పట్టుకొని తనిఖీ చేయగా తాండూరు మండలంకు సంబందించిన అనుమతులుపత్రాలు ఉన్నాయని, కాని నిబంధనలకు విరుద్దంగా పెద్దేముల్ మండలంతో తిరగడంతో అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తుండటంతోవాటిని పట్టుకొని వాటిపై చర్యలు తీసుకొవ డానికి తహసిల్దార్‌కు అప్పగించడమైనదని ఎస్ఐ తెలిపారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

### -బిజెపి పట్టణ అద్యక్షులు,కౌన్సిలర్ శ్రీనివాస్

**హుస్నాబాద్,మార్చి20,ప్రభాతవార్త**

ఎండలు మండిపోతున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవ ర్గ వ్యాప్తంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేం దర్‌రెడ్డి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి చౌరస్తా వద్ద జెఎస్ఆర్(జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి) సోంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన నేపథ్యం లో సురేందర్‌రెడ్డికి హుస్నాబాద్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుమల, స్వరూప, సమ్మ య్య, లక్ష్మణ్, ఆకోజు అరుణ్, చందు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన పంటల పరిశీలన

**బెజ్జంకి, మార్చి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కురిసిన వడగండ్ల వర్షం కారణంగా మొక్క జొన్న వరి, మామిడి పంటలు నష్టపోయిన రైతులను బుధవారం మండల వ్యవసాయ అధికారి సంతోష్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పంట నష్టపోయిన రైతులను పరామర్శిం చారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోచయ్య, ప్రవీణ్, శ్రీనివా స్‌రెడ్డి, మల్లేశం, ప్రభాకర్, తిరు పతి పాల్గొన్నారు.